క్లుప్తంగా

ఇన్‌చార్జి మంత్రిని కలిసిన గొండు



మంత్రి బొత్సతో డీసీఎంఎస్ చైర్మన్

గార: జిల్లా ఇన్‌చార్జి మంత్రి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం జెడ్పీ కార్యాలయంలో కలిసి తన నియామకం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కలెక్టర్ శ్రీకేష్.బి.లాఠకర్, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయను గౌరవ పూర్వకంగా కలిశారు.

జ్ఞానాశ్రమంలో కుంకుమ పూజలు



మాట్లాడుతున్న గణేష్ గురూజీ

గార: దీపావళిలోని ధర్మశాస్త్రా జ్ఞానాశ్రమంలో శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలత్రిపుర సుందరి కాలభైరవం పీఠం వ్యవస్థాపకులు గణేష్ గురూజీ మాట్లాడుతూ లోక కల్యాణార్థం కుంకుమ పూజలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి మహిళ మహాలక్ష్మీలా కళకళలాడుతుండాలని, మంచి వస్త్రధారణ, నుదుట కుంకుమ ధరించాలన్నారు. అనంతరం అమ్మవారి ప్రతిమలను అందజేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీలకు సేవారత్న అవార్డు



అవార్డులు అందుకున్న భవానీ, ఇందుమతి

లావేరు: తాళ్లవలస సచివాలయం ఏఎన్ఎం బి.భవానీ, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ఎంఎల్‌హెచ్‌పీ పి.ఇందుమతిలు సేవారత్న అవార్డులను శుక్రవారం అందుకున్నారు. కోవిడ్ సమయంలో బాగా సేవలు అందించిన వైద్య సిబ్బందిని మదర్‌థెరిస్సా సేవా సంస్థ వారు సేవారత్న అవార్డులకు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం తాళ్లవలస సచివాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.కృష్ణమూర్తి వీరికి అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సంతోషిమాతకు అధిక శ్రావణ పూజలు



సంతోషిమాత

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలో సంతోషిమాత అమ్మవారి ఆలయంలో అధిక శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ నేతృత్వంలో మూలవిరాట్టుకు అభిషేకాలు చేశారు. అష్టోత్తర శతనామాలతో పూజలు చేసి, మహా హారతి నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

లలితాదేవికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో లలితాదేవి

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని కె.కె.నాయుడుపేట లలితాదేవి ఆలయంలో శుక్రవారం దశమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి విశేష అభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేత

శ్రీకాకుళం రూరల్: వెంకటాపురం గ్రామానికి చెందిన కె.మౌనికకు అంగన్వాడీ నియామక పత్రాలను మంత్రి ధర్మాన ప్రసాదరావు పెదపాడులోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో గార ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి రాధమాధవి, ఎంపీపీ అంబటి నిర్మల, బొబ్బాది చంద్రమౌళి పాల్గొన్నారు.

నెరవేరిన పీహెచ్‌సీ కల



కల్లేపల్లిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి కేటాయించిన స్థలం

- కల్లేపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు
- త్వరలో తాత్కాలిక భవనంలో సేవలు ప్రారంభం
- వైద్య సిబ్బంది సైతం సిద్ధం
- 24 గ్రామాల ప్రజలకు లబ్ధి



తాత్కాలిక వైద్య సేవలు ఈ భవనంలోనే

శ్రీకాకుళం రూరల్: దశాబ్దాల కల నెరవేరే సమయం ఆసన్నమైంది. సుమారు పాతిక గ్రామాల ప్రజలకు ప్రభుత్వ వైద్యం మరింత చేరువ కానుంది. కల్లేపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు కావడంతో పరిసర గ్రామాల ప్రజలకు వైద్యసేవలు సత్వరమే అందనున్నాయి. శ్రీకాకుళం రూరల్ మండలంలో 28 పంచాయతీలు ఉన్నాయి. మండలం మొత్తానికి ఒకే ఒక్క ప్రాథమిక ఆరోగ్యకేంద్రం జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న సింగుపురంలో మాత్రమే ఉంది. దీంతో సముద్రతీర ప్రాంతవాసులకు ప్రభుత్వ వైద్యసేవలు గగనంగా మారాయి. ఏడు పంచాయతీల్లో 24 గ్రామాలకు చెందిన పేదలు ఏదైనా అనారోగ్యం బారిన పడితే వ్యయ ప్రయాసలకు ఓర్చి సింగుపురం పీహెచ్‌సీకే రావాల్సి వచ్చేది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు మంత్రి ధర్మాన ప్రసాదరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చొరవతో కల్లేపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరైంది. ప్రాథమిక పాఠశాల ఆవరణలోని ఎకరా 63 సెంట్ల ఖాళీ స్థలంలో 60 సెంట్లను పీహెచ్‌సీకి కేటాయించారు.

వైద్య సిబ్బంది సిద్ధం..

కల్లేపల్లికి పీహెచ్‌సీ మంజూరు కావడంతో కొత్త భవన సముదాయం నిర్మాణానికి రూ.2కోట్ల 60 లక్షలు నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. 14 మంది వైద్య సిబ్బందిని కూడా నియమించింది. ఇందులో ఇద్దరు మెడికల్ అధికారులు, ఒక ఏపీహెచ్‌ఓ, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ఒక సీనియర్ అసిస్టెంట్‌తో పాటు ఇతరత్రా పారామెడికల్ సిబ్బంది కూడా పీహెచ్‌సీలో సేవలందించనున్నారు. త్వరలోనే తాత్కాలిక భవనంలో వైద్యసేవలు ప్రారంభించనున్నారు.

త్వరలోనే సేవలు..



రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు కల్లేపల్లి పీహెచ్‌సీకి సిబ్బందిని నియమించాం. తాత్కాలిక భవనంలో త్వరలోనే వైద్యసేవలను ప్రారంభిస్తాం. 60 సెంట్ల విస్తీర్ణంలో కొత్త భవనం పనులు త్వరితగతిన ప్రారంభించేందుకు ప్రయత్నిస్తాం.

– బొడ్డేపల్లి మీనాక్షి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

మంత్రి ధర్మాన చొరవతోనే..



మంత్రి ధర్మాన ప్రసాదరావు చొరవతోనే కల్లేపల్లి గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరైంది. ఏదైనా దీర్ఘకాలిక జబ్బు చేస్తే సింగుపురం పీహెచ్‌సీకి పరుగులు పెట్టాల్సి వచ్చేది. ఇప్పుడు గ్రామంలోనే పీహెచ్‌సీ మంజూరు కావడం ఆనందంగా ఉంది.

– గంగు నరేంద్రకుమార్, సర్పంచ్, కల్లేపల్లి

తీర ప్రాంత వాసులకు మేలు..



కల్లేపల్లిలో పీహెచ్‌సీ మంజూరు కావడంతో తీరప్రాంత వాసుల కల నెరవేరినట్లయ్యింది. పాము కాటు, కుక్కకాటు, ఏదైనా అత్యవసరమైతే సింగుపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గానీ పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి వెళ్లాల్సి వచ్చేది. ఇకపై ఆ కష్టాలు ఉండవు.

– చీకటి గురుమూర్తి, మాజీ సర్పంచ్, పెదగనగళ్లవానిపేట

స్వాతంత్ర్య ఫలాలు అందించడమే లక్ష్యం



అర్హులకు ధ్రువపత్రాలు అందిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

- రూ.106 కోట్లతో విలీన పంచాయతీల అభివృద్ధి
- జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): స్వాతంత్ర్య ఫలాలను పౌరులందరికీ అందించేందుకే సీఎం జగన్‌మోహన్ రెడ్డి తాపత్రయ పడుతున్నారని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధిలోని తోటపాలెంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం జిల్లాలో 500 సచివాలయాల పరిధిలో జరిగిందన్నారు

మహిళల మోసకారి చంద్రబాబు..

పాదయాత్రలో ప్రజల కష్టాలు, నష్టాలు చూసిన సీఎం జగన్ ఆ దిశగానే నవరత్నాలు రూపొందించి ప్రజలకు అందిస్తున్నారని మంత్రి చెప్పారు. చంద్రబాబుకు సంక్షేమ, అభివృద్ధి చేయడం చేతకాక విమర్శలు చేస్తున్నారన్నారని మండిపడ్డారు. ఇలాగే సంక్షేమం ఇస్తూ ఉంటే దివాలా తీస్తుందని, మరో శ్రీలంక, వెనుజులా అవుతుంద అనడం హాస్యాస్పదమన్నారు. ఇలాగే నాలుగేళ్లుగా వైఎస్సార్‌సీపీ పాలనపై దుష్ప్రచారం చేసి ఇప్పుడు వైఎస్సార్ సీపీ కంటే ఎక్కువ ఇస్తాం అని అంటున్నారని దుయ్యబట్టారు. అంటే ఈ రాష్ట్రాన్ని మూడు రెట్లు పాడు చేస్తారా ? అని ప్రశ్నించారు. మహిళా పొదుపు సంఘాలకు బ్యాంకుల్లో ఉన్న బకాయిలు చెల్లిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మాట తప్పారని గుర్తు చేశారు. జగన్ మాత్రం మాట ప్రకారం నగదు చెల్లిస్తున్నారని చెప్పారు. రైతులకు పెట్టుబడి సాయంగా రైతుభరోసా కింద రూ.13500 ఇస్తున్నామన్నారు. మేలు చేసే ప్రభుత్వానికే మద్దతుగా నిలవాలని కోరారు.

విలీన పంచాయతీలకు రూ.106 కోట్లు..

శ్రీకాకుళం కార్పొరేషన్‌లో ఏడు విలీన పంచాయతీల తాగునీటి అవసరాల కోసం రూ.106 కోట్లు కేటాయించామని మంత్రి ధర్మాన తెలిపారు. ఫస్ట్ ఫేజ్‌లో రూ.23 కోట్లు వెచ్చించి తోటపాలెం, పెద్దపాడు, పాత్రునివలస పంచాయతీల్లో పనులు పూర్తి చేస్తామని చెప్పారు. గ్రామస్తుల విన్నపం మేరకు డ్రైన్ నిర్మాణ పనులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు రూ 35 లక్షలు కేటాయించామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు సాదు వైకుంఠరావు, చల్లా శ్రీనివాసరావు, బొడ్డేపల్లి పద్మజ, తేజ, సీపాన రామారావు, బరాటం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల పరిశీలన



ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న గొండు రఘురామ్

గార: మండలంలో అంపోలు నుంచి తూలుగు వరకు తంపర భూముల్లో నాలుగు రోజులుగా వర్షపు నీరు నిలిచిపోవడంతో నీటి మళ్లింపు చర్యలు వెంటనే చేపట్టాలని రాష్ట్ర అగ్రిమిషన్ మెంబర్, ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. శుక్రవారం సతివాడ వద్ద పంట పొలాలను పరిశీలించారు. నాయపతి ట్యాంకు నుంచి నీరు కిందకి వచ్చి తంపరలో చేరడం, కొందరు చెరువు ఆక్రమించడం వల్ల నీరు నిలిచిపోతున్నట్టు గుర్తించారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా అగ్రి మెంబర్ పీస శ్రీహరి రావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, శిమ్మ ధర్మరాజు, సుగ్గు మధురెడ్డి, యాళ్ల నారాయణమూర్తి, పెదలాపు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే పాలన



నగరపాలెంలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న సాయికుమార్

రణస్థలం: గ్రామ సచివాలయం ద్వారా జగనన్న ప్రభుత్వం ప్రజల చెంతకే పాలన అందిస్తోందని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. రణస్థలం మండలం తెప్పలవలస, రణస్థలం-2 (నగరపాలెం) గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్, ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, నాయకులు మైలపల్లి కామరాజు, చిల్లా వెంకటరెడ్డి, కరిమజ్జి భాస్కరరావు, నాయకులు పిన్నింటి లక్ష్మునాయుడు, కరిమజ్జి రమణ, చందక రమణ, కరిమజ్జి సూర్యనారాయణ, కలిశెట్టి భద్రయ్య, కరిమజ్జి మహేష్, దన్నాన హరి, చోడవరపు అచ్చోడు, కొయ్యి సోములరెడ్డి, దన్నాన నర్సింహులునాయుడు, యాగాటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో మహిళా కళాశాల విద్యార్థిని ప్రతిభ



హేమను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాలకు చెందిన జి.హేమ ఇటీవలి శ్రీకాకుళం ఇండోర్ స్టేడియంలో జరిగిన గ్లోబల్ న్యూరోకేర్ జిల్లా జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2023 పోటీల్లో సత్తాచాటింది. మహిళల సింగిల్స్ విభాగంలో రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా హేమను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు అభినందించారు. కార్యక్రమంలో కామర్స్ హెచ్‌వోడీ లబ్బ కృష్ణారావు, కె.లలితాబాయి, బి.సంతోషి, యు.పావని సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంఘాల రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కౌలు రైతు సంఘు నాయకులు

రణస్థలం: రైతుల పంట రుణాల బకాయిలను రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి రద్దు చేయాలని, రైతు రుణ ఉపశమన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించేలా కృషి చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెలమల రమణ, పి. ప్రసాదరావు డిమాండ్ చేశారు. శుక్రవారం రణస్థలం రామతీర్థాలు కూడలి వద్ద వారు మాట్లాడుతూ రైతు సమస్యలపై ఈ నెల 30న విజయవాడలో అఖిలపక్ష రైతు, కౌలు రైతు సంఘాల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు.

భక్తిశ్రద్ధలతో పీర్ల పూజలు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక జెండాల వీధి, హజరత్ బంగేషా బాబా ఆస్థానంలో పీర్లను ప్రతిష్ఠించి వారి త్యాగాలను మననం చేసుకుంటూ శుక్రవారం సాయంత్రం మొహర్రం పండుగ జరుపుకున్నారు. ముస్లింలు కుటుంబ సమేతంగా వచ్చి దట్టీలు సమర్పించారు.



పీర్లకు పూజలు చేస్తున్న ముస్లింలు

రహదారికి మరమ్మతులు



ట్రాక్టర్‌తో గ్రావెల్ వేసి మరమ్మతులు చేస్తున్న దృశ్యం



ఇటీవల కోతకు గురైన గోసాం రోడ్డు

రణస్థలం: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రణస్థలంలోని గోసాం, వి.ఎన్.పురం గ్రామాల మధ్య రహదారి కల్వర్టు కోతకు గురైంది. దీంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులుపడ్డారు. ఈ నేపథ్యంలో గోసాం సర్పంచ్ కంబపు రామిరెడ్డి శుక్రవారం గ్రావెల్ వేసి మరమ్మతులు చేపట్టారు. జేసీబీతో చదును చేయించారు. సమస్య పరిష్కారం కావడంతో వాహనచోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు ఎచ్చెర్లలో గడప గడపకు మన ప్రభుత్వం

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ మొదలవలస చిరంజీవి తెలిపారు. ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ హాజరుకానున్నారని పేర్కొన్నారు.


30న పౌష్టికాహార వంటల పోటీలు



మాట్లాడుతున్న గీతాశ్రీకాంత్

శ్రీకాకుళం అర్బన్: కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఇండియా, రోటరీక్లబ్ ఆఫ్ శ్రీకాకుళం, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 30న శ్రీకాకుళం రైతుబజార్ వద్ద జగనన్న మహిళా మార్ట్ వద్ద తృణధాన్యాలతో పౌష్టికాహార వంటల పోటీలు నిర్వహించనున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ శ్రీకాకుళం అధ్యక్షురాలు యార్లగడ్డ గీతాశ్రీకాంత్ తెలిపారు. శ్రీకాకుళం రోటరీ కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు పోటీలు నిర్వహిస్తామన్నారు. మహిళలు ముందుగా వారి ఇళ్ల వద్ద శాకాహార వంటలను తృణధాన్యాలతో చేసి నేరుగా పోటీ ప్రదేశానికి తీసుకురావచ్చని తెలిపారు. తయారీ వివరాలను కాగితంపై రాయాలన్నారు. పాల్గొనే ప్రతిఒక్కరికీ ధ్రువపత్రం, విజేతలకు బహుమతులు అందజేస్తామని చెప్పారు. వివరాలకు 8074149141 నంబరును సంప్రదించాలని ఆమె కోరారు.

ఎమ్మెల్యే పరామర్శ



జగన్‌మోహన్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిరణ్

జి.సిగడాం: మండలంలోని ఎందువ ఎందువ గ్రామానికి చెందిన కింజరాపు జగన్‌మోహన్ ఇటీవల గాయపడటంతో ఎమ్మెల్యే కిరణ్ శుక్రవారం పరామర్శించారు. జేసీఎస్ కన్వీనర్, చెట్టుపొదిలాం గ్రామానికి చెందిన డోల వెంకటరమణ చిన్నాన్న ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల రమణ, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ, సర్పంచులు భూపతి సురేష్‌కుమార్, డోల చిన్నంనాయుడు, నాయకులు వాన వెంకటరమణ, మల్లేశ్వరావు, వెంకటరమణమూర్తి, కోటేశ్వరావు, మురళీ, సురేష్, భూపతి రజినీకాంత్, అలపాన శ్రీనివాస్‌రెడ్డి, చదువుల రవిబాబు, వెంకటరమణ, అల్లు తమ్మినాయుడు, పొన్నాడ మల్లేష్ పాల్గొన్నారు.

ముస్లిం కార్మికులకు ఈ-శ్రామ్ నమోదు



రిజిస్ట్రేషన్ ప్రక్రియ అనంతరం ధ్రువపత్రం దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక హజరత్ బంగేషా బాబా ఆస్థాన హుస్సేని మసీద్‌లో హుస్సేని వెల్ఫేర్ సొసైటీ తరఫున లేబర్ ఇన్‌స్పెక్టర్ కార్యాల సిబ్బంది శుక్రవారం ముస్లిం కార్మికులకు ఈ శ్రామ్ కార్డుల రిజిస్ట్రేషన్ చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎంఎ రఫీ మాట్లాడుతూ ఈ-శ్రమ్‌లో నమోదైతే అసంఘటిత రంగంలో 18 నుంచి 59 ఏళ్లలోపు పనిచేసే కార్మికులకు ప్రమాద బీమా రూ.2లక్షలు, అంగవైకల్యం జరిగితే రూ.లక్ష పరిహారం అందుతుందని వివరించారు. .

ఇళ్ల స్థలాల మార్పు చేపట్టాలి



కాలనీ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ, తహశీల్దార్

గార: రామచంద్రాపురం పంచాయతీలో జగనన్న కాలనీకి సంబంధించి స్థలం మార్పు వెంటనే చేపట్టాలని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. శుక్రవారం రామచంద్రాపురం కిన్నెర గార్డెన్సు వెనుక స్థలాన్ని తహశీల్దార్ జెన్ని రామరావుతో కలిసి పరిశీలించారు. గతంలో కేటాయించిన ప్రదేశం దూరం కావడంతో ఇళ్లు నిర్మించుకోలేకపోతున్నామని లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో గ్రామ సమీపంలో స్థలాన్ని గుర్తించారు. వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యేలా చూడాలని ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో సర్వేయర్ పంగ వెంకటరమణ, గొలివి కొండలరావు, వీఆర్‌వో చక్రవర్తి, గొలివి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ఫరీదుపేటలో వైద్య శిబిరం



మందులు అందజేస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో రాగోలుకు చెందిన జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపీపీ మొదలవలస చిరంజీవి శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ సంధ్య ఆధ్వర్యంలో సిబ్బంది 61 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, సత్తారు గోపి తదితరులు పాల్గొన్నారు.

గొడుగుల బాక్స్ అందజేత



ప్రయాణికుడికి బాక్స్ అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో పాలకొండకు చెందిన చాపల రాంబాబు అనే ప్రయాణికుడు బొబ్బిలి నుంచి శ్రీకాకుళం ప్రయాణం చేసి 12 గొడుగులతో కూడిన బాక్సును బస్సులో మరచిపోయాడు. తోటి ప్రయాణికుడు గుర్తించి కండక్టర్‌కు చెప్పడంతో వాటిని శ్రీకాకుళం బస్ స్టేషన్ మాస్టర్ నరేంద్రకు అప్పగించారు. వివరాలు ఆరా తీసి బాక్సును ప్రయాణికుడికి తిరిగి అప్పగించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఓపీఆర్ఎస్ సూపర్‌వైజర్ ఎండీఏ బాషా పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం నేడు

రణస్థలం: కోష్ఠ, పాతర్లపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని కోష్ఠ, నెలివాడ, పిషిని, మరువాడ, కోటపాలెం, పాతర్లపల్లి, మెంటాడ ఫీడర్ పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో నవభారత్ పారిశ్రామికవాడ, ఫరీదుపేట, కేశవరావుపేట గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈఈ తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

అరసవల్లి: రాగోలు గ్రామ పరిధిలో ఆమదాలవలస రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న క్రమంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఆపరేషన్స్ ఈఈ ఎస్.బయ్యన్నాయుడు, డిప్యూటీ ఈఈ బి.రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తరోడ్డు ఏరియా, బావాజీపేట, వాకలవలస, గూడెం, రావిపాడు, చంద్రయ్యపేట, లంకాం తదితర గ్రామాలకు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

వివాహిత అదృశ్యం

శ్రీకాకుళం క్రైమ్ : భార్య కనిపించడం లేదని ఓ వ్యక్తి ఫిర్యాదు చేసినట్లు ఒకటో పట్టణ ఎస్ఐ బలివాడ గణేష్ పేర్కొన్నారు. షాపులో టైలరింగ్ మానేయాలని భర్త కోరగా, అందుకు నిరాకరించడంతో ఇటీవల గొడవలు జరిగాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 27న పొట్టి శ్రీరాములు మార్కెట్‌కు వెళ్లిన తన భార్య తిరిగి రాలేదని భర్త పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఏథర్ షోరూం ప్రారంభం



శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం పరిధిలోని పెదపాడు రోడ్డులో ఎలక్ట్రికల్ బైక్స్‌కు సంబంధించిన యాథర్ షోరూంను మంత్రి ధర్మాన ప్రసాదరావు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సీఈవో జె.చైతన్య, ఎండీ మోహన్, రవీంద్ర, ఈశ్వర్, దామోదర్, మాణిక్యాలరావు పాల్గొన్నారు.